నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 17 సెప్టెంబర్ 2024 | పేజీలు 8

# శ్రీవారి సేవలో జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 100 రోజుల్లో పంచాయిత్ రాజ్ ను గాడిలో పెట్టారన్నారని జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి శ్రీనివాస్ దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు.



దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండి తులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ ముప్పుకు గురైన ప్రజలు కోలుకోవాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ముప్పు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టిన అనంతరం శ్రీవారి దర్శనానికి తిరుమలకు వచ్చామన్నారు. ప్రకాశం బ్యారేజీ బోట్లపై చాలా కథనాలు ఉన్నాయని ఆ ఘటనపై విచారణ సాగుతోందిని తెలియజేశారు. తిరుమలలో రాజకీయం మాట్లాడటం తగదన్నారు. కుట్రకోణంలో విద్వాంసాలకు పాల్పడుతున్న వ్యక్తులకు ఎన్నికల్లో బుద్ది చెప్పిన విధంగా మరో సారి బుద్ధి చెప్తారని తెలిపిన ఆయన వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాయన్నారు.

# అడ్డదారుల్లో అయ్యవారులు

- నమ్మించి మోసం చేయడంలో దిట్టలు
- ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రైవేటు విద్యాబుద్ధులు



నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ టీచర్



వెంకటరావు, ప్రభుత్వ టీచర్

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆరు లక్షల విద్యార్థులే ఇందుకు సాక్ష్యం**

**యూట్యూబ్ ఓపెన్ చేసి డీఎస్సీ సైకాలజి, తెలుగు అని టైప్ చేస్తే చాలు వీరివే వందలకొద్దీ వీడియోలు వస్తాయి**

**రాజకీయ ప్రభుత్వ పెద్దల అండదండలు అంటూ అందరికీ ఎగనామం**

**రాజకీయ ఒత్తిళ్లు, ప్రభుత్వ పెద్దలతో ములాఖాత్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వారిద్దరూ ఉపాధ్యాయులు కాదు కేటుగాళ్లు. ఒకరు ప్రకాశం జిల్లాలోని మేకపాడు ప్రాథమిక పాఠశాలలో సింగమనేని నాగేశ్వర రావు కాగా, మరొకరు నెల్లూరు జిల్లాలో పని చేస్తున్న వెంకటరావు. విద్యార్థులను నమ్మించి మోసం చేయడంలో వారికి వారే సాటి. ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ ప్రైవేటు విద్యాబుద్ధులను నేర్పుతూ రోజుకు 50 వేలు ఒకరు, 70వెలు ఒకరు తీసుకుంటున్న దొంగ దారి ఉపాధ్యాయుల బాగోతం బయటికి వచ్చింది. కేవలం అక్కడ విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న విద్యార్థులనే కాదు రెండు తెలుగు రాష్ట్రాలలోని కోచింగ్ సెంటర్ల నిర్వహకులు డైరెక్టర్లను మోసం చేసి తప్పించుకొని తిరుగుతున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యాహక్కు చట్టం, సర్వీస్ రూల్స్ ప్రకారం ఆదాయం వచ్చే ఎలాంటి పని చేయరాదు. ఒకవేళ ఉచితంగా చేయాల్సి వస్తే ప్రభుత్వ అధికారుల పూర్తి అనుమతితో చేయాల్సి ఉంది. కానీ వీరిద్దరూ ఎలాంటి అనుమతులు లేకుండా వరుస కథనాలు ప్రచురిస్తున్న తమకేమీ కాదంటూ నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికి రోజు ప్రయివేటు కోచింగ్ లు చెపుతువున్నారు వారిపై చర్యలు తీసుకోవడంలోనూ అధికార యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారుల ప్రమేయంతోనే వారు ఇలాంటి నీచ నికృష్ట వ్యవహారానికి దిగారంటూ తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. ప్రభుత్వ పెద్దలలో వారికున్న పరిచయాలతో

మిగతా 2లో



# సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేట్ హవా..!

**డాక్యుమెంట్ రైటర్లు, బయటి వ్యక్తుల హల్ చల్**

**చోద్యం చూస్తున్న అధికారులు**

**రిజిస్ట్రేషన్ వ్యవహారాలన్నీ వారి కనుసన్నల్లోనే!**

**ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్... కాదంటే కాలయాపనే**




**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల హవా కొనసాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇద్దరు, ముగ్గురు డాక్యుమెంట్ రైటర్లు, కార్యాలయంలో పనిచేస్తున్న ప్రైవేటు వ్యక్తులు, ఒకరిద్దరు ప్రభుత్వ ఉద్యోగుల కనుసన్నల్లోనే కార్యకలాపాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఏ పని జరగాలన్నా వారి ప్రమేయం లేనిదే జరగవన్న విమర్శలు వస్తున్నాయి. అదే సందర్భంలో రెగ్యులర్ ఎస్ఆర్ఓ ఉన్నా కూడా

మిగతా 2లో



# అడ్డదారుల్లో అయ్యవారులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఒక్కరిని మోసం చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఇలాంటి నిసిగ్గు ఉపాధ్యాయుల వ్యవహారం అత్యంత దౌర్భాగ్యంగా తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారింది.

రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రభుత్వ ఎలాంటి అనుమతులు లేని ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని ఎస్ అండ్ ఏస్, గురు, నెల్లూరు లో ప్రభుత్వ ఉపాద్యాయుడు నడిపే స్ఫూర్తి, తిరుపతి నారాయణ, అనంతపురం ప్రజ్ఞ, తేజస్, కర్నూలు అశోక్ , నెల్లూరు వాల్మీకి వంటి ప్రత్యేకమైన కోచింగ్ సెంటర్లలో వారు ఫ్యాకల్టీగా వ్యవహరిస్తున్నారు. తాము విద్యార్థులను అత్యంత తరువుగా తీర్చిదిద్దుతామని కోచింగ్ సెంటర్లలో ప్రగల్భాలు పలికి అక్కడ వేలకు వేలు రెమ్యూనరేషన్ దొబ్బుతారు. ఆయా ప్రాంతాలలో ఒకటి రెండు చాప్టర్లు పూర్తిచేసి అక్కడి నుంచి మెల్లగా జారుకుంటారు. అక్కడ ఉన్న విద్యార్థులను వారి సన్నిహితులను సైతం తప్పుదోవ పట్టించి ఆన్లైన్ ద్వారా వారికి క్లాసులు బోధిస్తున్నారు. వీరిని నమ్ముకుని కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేసుకున్న నిర్వాహకులు ఒక్కసారిగా వీరు అక్కడి నుంచి మక్కాం ఎత్తేయడంతో ఏమి చేయాలో తెలియని దుర్భర పరిస్థితుల్లో అప్పుల్లో కూరుకుపోతున్నారు. వీరు మొదట రెండు క్లాసులు అత్యంత చాకచక్యంగా విద్యార్థులలో కార్యోన్ముఖులను చేసే విధంగా బోధిస్తారు. అక్కడి నుంచి వారి అసలు కథ మొదలవుతుంది. అత్యంత చురుకుగా ఉన్న విద్యార్థులను వారి వైపు తిప్పుకొని ఇక్కడికంటే మెరుగైన విధంగా ఇతర ప్రాంతాలలో తాము కోచింగ్ ఇస్తామని వారిని నమ్మిస్తారు. వారితో పాటుగా వారి స్నేహితులు సన్నిహితులను ఆయా కోచింగ్ సెంటర్లకు రప్పించి ఉన్న కోచింగ్ సెంటర్ ను దివాలా తీసే విధంగా చర్యలు చేపడతారు. ఇలా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అనేక కోచింగ్ సెంటర్ లను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన వైనాలు వేల సంఖ్యలో బయటపడ్డాయి. అలాగే వీరికి కన్ను పడ్డ యువతులను స్పెషల్ గైడెన్స్ పేరున వాడుకుంటున్నారు. వీటన్నింటికీ ఎలాంటి అనుమతులు తీసుకోకుండా విద్యార్థులను ప్రభుత్వాలను ఉన్నతాధికారులను సైతం మోసం చేస్తూ వీరి కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు.

**ఉన్నతాధికారులకు బెదిరింపులు...**

వీరి వ్యవహారం అత్యంత చాకచక్యంగా సాగేందుకు తొలుత ఉన్నతాధికారులతో తమ పరిచయాలను సునాయసంగా చేసుకుంటారు. వారు వీరి దారిలోకి వస్తే తాము పిహెచ్. డి చేస్తున్నామని లేక పిజిటికు తాము సంసిద్ధం అవుతున్నామని చెబుతూ కథలు అల్లుతారు లీవులు మంజూరు చేయించుకుంటారు. గత రెండు నెలలుగా వీరు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా పాఠశాలకు దుమ్మా కొట్టి రాష్ట్ర రాజధాని కేంద్రంలో ప్రైవేటుగా క్లాసులు చెప్పుకుంటూ రోజుకు 50 వేలు ఒకరు, 70వెలు ఒకరు గడించారు. ఇంతే కాదండి వీరు ప్రభుత్వ పాఠశాల పని వేళల్లో పాఠశాల విధులలో ఉండకుండా ఆన్లైన్ క్లాసులను చెబుతూ లక్షలు వెచ్చిస్తున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు వీరి మాట వినకుంటే ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న జిల్లా స్థాయి ఉన్నతాధికారుల నుంచి రాష్ట్రస్థాయి ఉన్నతాధితారుల వరకు వీరి పరిచయాల నేపథ్యంలో సంబంధిత అధికారులను బెదిరింపులకు కూడా దిగుతున్నారు. ఉపాధ్యాయ వృత్తి అంటేనే ఎంతో గౌరవప్రదం అయినదని అలాంటి వ్యవస్థలో ఉంటూ కేవలం సంపాదన ఆర్జనగా భావించి ఎలాంటి నీచానికైనా దిగజారి వ్యవహరిస్తున్నారు. వీరి వ్యవహారంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో తీవ్ర స్థాయిలో ఉపాధ్యాయులు అంటేనే చీదరించుకునే విధంగా వ్యవహారం కొనసాగుతోందని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వం పెద్దల అండదండలతోనే ఇలాంటి వ్యవహారం కొనసాగుతోందని తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తు న్నాయి. వీరిపై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇంతే కాకుండా వీరు పని చేసే పాఠశాలలో విద్యార్థి సంఘాల ప్రతినిధులు వస్తే వారిపై కూడా ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారుల బెదిరింపులతో వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారు. గౌరవప్రదమైన ఉన్నత స్థాయి ఉద్యోగంలో ఉంటూ కూడా కాసులకు కక్కుర్తి పడి నీచమైన దిగజారి వ్యవహరిస్తున్నారంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు.

## లారీ బోల్తా... ఇద్దరికి గాయాలు

**గూడూరు(చిల్లకరు), మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండల పరిధిలోని కోట క్రాస్ రోడ్ సమీపంలో టైర్ పంచర్ కావడంతో డివైడర్ను ఢీకొని లారీ బోల్తా పడ్డ ఘటనలో ఇద్దరు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం సాయంత్రం గ్లాస్ లోడ్ తో వెళ్తున్న అశోక్ లైలాండ్ దోస్త్ వెళుతున్న లారీ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కి గాయాలు కావడంతో హాస్పిటల్ కి తరలించినట్లు తెలిపారు. లారీ రహదారిపై అడ్డుగా పడడంతో కొద్ది సేపు రాక పోకలు నిలిచి పోయి ట్రాఫిక్ జామ్ అయింది వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని జెసిబి సాయంతో లారీని తొలగించి ట్రాఫిక్ రాకపోకలను పునరుద్ధరించారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు.

### భగవద్గీత ధర్మయోగం ప్రవచనం ముగింపు కార్యక్రమంలో

## అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీ శుకబ్రహ్మాశ్రమం ఆధ్వర్యంలో భగవద్గీతలోని ధర్మయోగం శ్రీమద్భగవద్గీతపై ప్రవచనములు ఆఖరి రోజు సందర్భంగా ఉపన్యాసకులు పూజ్యశ్రీ శ్రేయానంద సరస్వతి స్వామిని వారిని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక శేష వస్త్రం సత్కరించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాతాజీ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ.. భగవద్గీతలోని ధర్మయోగం శ్రీమద్భగవద్గీతపై ప్రవచనములు ఉపన్యాసకులు పూజ్యశ్రీ శ్రేయానంద సరస్వతి శ్రీకాళహస్తి ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని శుకబ్రహ్మాశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రత్నం రెడ్డి, జనార్ధన్. భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేట్ హవా!

(మొదటి పేజీ తరువాయి)

ఆయనకు తెలియకుండా ఈ కార్యాలయంలో అవినీతి దందా జరుగుతోందన్న విమర్శ సర్వత్ర వినిపిస్తోంది. ఇదిలా ఉండగా కార్యాలయంలో జరిగే ప్రతి రిజిస్ట్రేషన్‌కు ఒక ధర నిర్ణయించి దందా నడుపుతున్నట్లు సమాచారం. ప్రైవేట్‌తో కూడిన టీమ్‌గా ఏర్పడిన బృందం ఈ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది. కార్యాలయంలో పాతుకుపోయిన ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులు ఇందులో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే రీతిలో కార్వేటి నగరం సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలో డాక్యుమెంట్ల రైటర్స్ పుట్టగొడుగుల్లాగా వీరికి ఎలాంటి ఆథరైజేషన్ లేనప్పటికీ వారికి ఇష్టం వచ్చిన రీతిలో భూముల క్రయ, విక్రయాల వారి నుంచి పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారన్న ప్రచారం ముమ్మరంగా డాక్యుమెంట్ల రైటర్లకు నిర్ణయించిన విద్యార్హతలు లేనప్పటికీ డాక్యుమెంట్ల రైటర్లుగా చలామణి అవుతూ, రైతుల నుండి అందిన కాడికి దోచుకుంటున్నారన్న విమర్శ పుట్టగొడుగుల్లాగా తయారైన డాక్యుమెంట్ల రైటర్లను నియంత్రించే అధికారులు లేకపోవడంతో వారి ఆగడాలు మూడు పువ్వులు ఆరుకాయలుగా డాక్యుమెంట్ల రైటర్లు విక్రయదారులు నుండి అధిక మొత్తంలో వసూలు చేసిన నగదును సాయంత్రం కల్లా ఆఫీసు సిబ్బందితో కలిసి గ్రేడుల ప్రకారం వాటాలు పంచుకున్నట్లు సమాచారం.ఇంత జరుగుతున్నా అక్కడ పనిచేస్తున్న అధికారి పట్టి పట్టనట్లు ఉన్నారన్న విమర్శలు వస్తున్నాయి. రికార్డు గదిలో ఉన్న కొన్నేళ్ల క్రితం నాటి మ్యాన్యువల్ ఈసి, ఆర్. హెచ్ తదితర రికార్డుల కాపీలు కావాలంటే వాటిని కోరేవారికి చేతి చమురు వదులుతోంది. ప్రభుత్వం నిర్దేశించిన మొత్తం కాకుండా రికార్డు గదిలోని కొందరు పెద్ద మొత్తంలోనే డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. లేదంటే వాటి కోసం వారాలు, నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా స్థాయి అధికారులు దృష్టి సారించి కార్వేటినగరం సబ్ రిజిస్టార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి కంపును తుడిచి రైతులకు న్యాయం చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ ఎమ్మెల్యే దానం నాగేందర్

**తిరుమల, మేజర్‌న్యూస్:** చెరువులు అన్యాక్రాంతం అయినా ప్రాంతంలో భూములు కబ్జాకు గురి అయ్యాయని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వేరే ప్రాంతాల్లో నివాసం ఏర్పాటు చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఉందిని తెలిపారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి దానం నాగేందర్ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు. హైడ్రాను రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం రేవంత్ రెడ్డి పటిష్టం చేశారన్నారని అన్నారు. ఆంధ్ర- తెలంగాణ అంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు ఖండిస్తున్నామని తెలియజేశారు. ప్రజల్లో భయాందోళనకు గురి చేసే విధంగా కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని తెలిపిన ఆయన దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## తొండమనాడులో తిరుమల లడ్డూలు విక్రయాలు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** తొండమనాడు శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం తొండమానపురంలో సోమవారం నుండి ప్రతి వారానికి ఒక్కసారి, ఒక రోజు 500 లడ్డూలు టీటీడీ భక్తులకు అందుబాటులో తీసుకొని వచ్చారని టెంప్లే ఇన్స్పెక్టర్ పి.రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు తిరుమల లడ్డూలు కావాల్సిన వారు తీసుకోవాలని కోరారు.



## సిద్ధమ్మ మృతదేహానికి జనసేన నాయకుడు నివాళి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలం సీడీ.కండ్రిగ గ్రామానికి చెందిన జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు భాస్కర్ అమ్మమ్మ ఆరోగ్యంతో మృతి చెందడంతో మృత దేహానికి జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. వీరి వెంట జనసేన పార్టీ నాయకులు జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటి నగర మండల బూత్ కన్వీనర్ మండి సురేష్ రెడ్డి, కార్వేటినగరంమండల ఉపాధ్యక్షులు విజయ్, కార్వేటి నగరం టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, సీనియర్ నాయకులు లోకనాథం రెడ్డి పాల్గొన్నారు.



## వియ్యంపల్లి గంగమ్మ దేవాలయంలో అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం వివింపల్లి గంగమ్మ తల్లి ఆలయంలో బొజ్జల బృందమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లీశ్వరి, కూలి సన్నీ, కొబాకు లక్ష్మణ్, రామకృష్ణ, వెంకయ్య బాబు, సాయి చరణ్, ఢిల్లీప్ తదితరులు పాల్గొన్నారు.



## కార్వేటి నగరంలో మిలాద్-ఉన్-నబి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా మిలాద్ ఉన్న నబి పర్వదినంన సోమవారం మసీదులో ఘనంగా నిర్వహించారు. మతపెద్దలు, ముతవల్లి, మత గురువులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. మత పెద్దలు మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త సర్వ మానవులకు శాంతి జరగాలని వారు చెప్పిన విధంగా నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం ముస్లిం సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

## మిలాద్-ఉన్-నబి సందర్భంగా అన్నదానం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పేదలకు అన్నదానం చేసిన కౌన్సిలర్ షేక్ షబ్బీర్ మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా సోమవారం నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్ షేక్ షబ్బీర్ పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన సుమారు 25 మందికి బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆయన వెంట షేక్ నాజర్ షేక్ అబ్బాస్ తదితరులు ఉన్నారు.



## ఎస్ఐని కలిసిన పలువురు నాయకులు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పెళ్లకూరు మండల నూతన ఎస్సైగా కె.నాగరాజు ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. మండలం లోని రావులపాడు గ్రామానికి చెంది న సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రైతు ఉపాధ్య క్షులు కేవి.నాయుడు ఆధ్వర్యంలో ఎస్సై నాగరాజును శాలువాతో సత్క రించి అభినందనలు తెలిపారు. మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారుల కు సమన్వయం అందిస్తూ, సమస్యలు పరిష్కరిస్తూ, శాంతి భద్రతల పరిరక్షించడానికి కృషి చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావులపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు దుర్గి జయబాబు, పెళ్లకూరు రవి,పండు, చిన్న ఉన్నారు.



## ఘనంగా వినాయక స్వామి నిమజ్జనం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం నేత వంకాయల సిద్దులయ్య ఆధ్వర్యంలో కుమారస్వామి తిప్ప వద్ద ఏర్పాటు చేసిన వినాయక స్వామి నిమజ్జనం కార్యక్రమానికి బొజ్జల బృందమ్మ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓజోన్ పొరను సంరక్షిస్తేనే మానవాళికి మనుగడ

### ఎస్వీ జూనియర్ కళాశాలలో 'ప్రపంచ ఓజోన్ దినోత్సవం



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని తిరుమల తిరుపతి దేవస్థానముల నిర్వహణలోని శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు అధ్యక్షతన నిర్వ హించగా కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, ఓజోన్ పొర పరిరక్షణ గురించి ప్రజల్లో ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించడానికి, దానిని సంరక్షించడానికి సాధ్యమైన పరిష్కార మార్గాలను వెతకడానికి ఈ దినోత్సవం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, ఓజోన్ పొర అనేది వాయువు యొక్క కవచమని, ఇది సూర్యుని హానికరమైన కిరణాల నుండి భూమిని రక్షిస్తుందని, విస్మరించి ఓజోన్ పొరకు హానికలిగిస్తే మానవాళికి ముప్పని తెలిపారు. శాస్త్రవేత్తలు ఈ రక్షణ కవచంలో ఒక రంధ్రాన్ని మొదటిసారి కనుగొని, దీనికి మానవ నిర్లక్ష్యమే కారణమని గ్రహించి, అప్పటి నుండి ఓజోన్ పొర సంరక్షణ కు శ్రద్ధ వహించడంలో ప్రపంచ వ్యాప్తంగా చొరవ పెంచారని, భూమిపై మానవాళి మనుగడకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఓజోన్ పొరను రక్షిస్తేనే మనుగడ సాధ్యమని వివరించారు. కార్యక్రమ నిర్వాహకులు కళాశాల భౌగోళిక శాస్త్ర అధ్యాపకురాలు డి.అనురాధ మాట్లాడుతూ, రిఫ్రిజిరేటర్లు , ఎయిర్ కండిషనర్లు వంటి ఏరోసోల్స్ మరియు శీతలీకరణలో ఉపయోగించే ఓజోన్ క్షీణత వాయువుల కారణంగా ఓజోన్ పొరకు హానికలుగుతుందని, ఈ కారణంగా చర్మ క్యాన్సర్ కంటి సంబంధిత సమస్యలు ఉత్పన్నమౌతాయని, మొక్కలు, పంటలు, పర్యావరణ వ్యవస్థలను దెబ్బతీస్తుందని తెలిపారు. డా. సి. వాసుదేవులు నాయుడు తన ప్రసంగంలో, నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా ప్రపంచీకరణ నేపథ్యంతో చోటు చేసుకున్న పరిణామాలతో ఓజోన్ క్షీణత పర్యావరణాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తోందని, గ్లోబల్ వార్మింగ్‌కు దారితీసి, దీని ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా వాతా వరణంలో పెను మార్పులు సంభవిస్తున్నాయని తెలిపారు. డా. సి.ఎల్.చెన్నా రెడ్డి మాట్లాడుతూ మాంట్రియల్ ప్రోటోకాల్ ఓజోన్ పొరను క్షీణింపజేసే పదార్థాలను తగ్గించి, దాని పరిరక్షణ కోసం అంతర్జాతీయ దినోత్సవాన్ని ఏర్పాటు చేయాలని సూచించిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.చంద్రకా బాయి, ఎస్.విజయలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీపార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో సోమవారం శ్రీకాళ హస్తి లొబావి మార్గంలో గల వృద్ధా శ్రమ ఆవరణంలో రాష్ట్ర వైద్యవిద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో సుమారు 110మంది వృద్ధులకు, పేదలకు, సెక్యూరిటీ సిబ్బందికి, స్వీపర్ల కు వివిధ రకాల పండ్లు, దుస్తులు, చీరలు, జాకెట్లు, పంచెలు, టవలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కోలా ఆనంద్ మాట్లాడుతూ సత్యకుమార్ పార్టీ అంచెలంచెలుగా ఎదుగుతూ ఈ రోజు దేశ, రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న ఆయన పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూ, సేవాదృక్పథంతో ముందడుగు వేసి అలనాడు కరోనా సమయంలో కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 175 నియోజవర్గాల్లో ప్రతి నియోకవర్గంలో 25మంది పేద బీజేపీ కార్యకర్తలకు రూ.1000లు చొప్పున వారివారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసిన సేవ కృషీ వలుడు మంత్రి సత్యకుమార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ఎస్వీ రమణ, జనసేన విజయ్ కుమార్, కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, వేదం కృష్ణయ్య, జీవి అమర్నాథ్, మద్దు వాసు యాదవ్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, బొక్కసం కిరణ్ మణి, కన్నా వెంకటేశ్వర్లు, రవి అచ్చారి, లింగాబత్తిన గోపాల్, ఇమ్మిడిశెట్టి మోహన్, సజ్జ హరీష్, జీ. పోలయ్య, నానీ, అబ్దుల్లా, నరేష్ పాల్గొన్నారు.





## ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ జన్మదిన వేడుకలు నాయుడుపేట పట్టణంలో సోమవారం బిజెపి నాయకులు బొల్లకాయల విజయభాస్కర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సంతోషంగా జీవించా లని, ఎన్డీఏ ప్రభుత్వ నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు డాక్టర్ రంగనేని కృష్ణయ్య, అమరావతి రామయ్య,ఆశా చెంచు కృష్ణయ్య, కొపోల్లు సుబ్రహ్మణ్యం, దువ్వూరు మధుసూదన్ రెడ్డి,బొల్లకాయల ధనుష్, పట్టుకోట రవి, ఈశ్వరయ్య, వేణయ్య, ఆడిటర్ రాజా, న్యాయవాది పొట్లపూడి శ్రీనివాసులు, పుట్టు సూరిబాబు, ఆరూరు సుధాకర్, అశోక్, శివ, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నదానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జగత్ ప్రవక్త హజ్రత్ మొహమ్మద్ జయంతి రోజైన సోమవారం మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్క రించుకొని దిన్-ఏ-మిలాద్ తహరిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రభుత్వ ఖాజీ సయ్యద్ షఫ్ మహ్మద్ ఖాద్రి ఆధ్వర్యంలో సోమవారం కృష్ణాపురం ఠాణా వద్ద పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమా నికి మేయర్ డాక్టర్ శిరీష హాజరై ప్రసంగించారు. చెడును విడనాడి మానవులు సన్మార్గంలో నడిపించే దిశగా ధర్మబోధనలు చేసిన మహ నీయుడు ప్రవక్త అని, ఆయన ధర్మసూత్రాలను ఆచరించి అందరూ సమైక్యతతో, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సర్వమానవులకు శాంతి జరగాలని కోరని ప్రవక్త జయంతి రోజున ముస్లింలు పేదలకు అన్నదానం చేయడం అభినంద నీయమన్నారు. అనంతరం ప్రభుత్వ ఖాజీ సయ్యద్ షఫీ మహ్మద్ ఖాద్రీ మాట్లాడుతూ మానవుల సంక్షేమం కోసం ధర్మ బోధనలు అందించిన ప్రవక్త సిద్ధాంతాలను ఆచరిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ సమాజ శ్రేయస్సు తమ వంతు కృషి చేస్తు న్నామన్నారు. ప్రవక్త జయంతిని పురస్కరించుకొని గత 20 ఏళ్లుగా క్రమం తప్పకుండా పేదలకు అన్నదానం చేస్తూ మతసామరత చాటు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పొన్నాల చంద్ర, ప్రభాకర్, సయ్యద్ తహి ఖాద్రీ, ఉస్మాన్‌ఖాద్రి, డాక్టర్ అమీముల్లా ఖాద్రి, డాక్టర్ అమ్రాద్ అలీ బేగ్, ముస్లిం మత పెద్దలు షేక్ నిరజన్, సయ్యద్ అరీఫుల్లా ఉషేన్, ఎస్.చాందుభాషా, మాలిక్, ఇస్మాయిల్, గఫూర్, సయ్యద్ షాకేత్ ఖాద్రి, వజీర్, ముస్లింలు పాల్గొన్నారు.




# ఓజోన్‌ను రక్షించడం మనందరి బాధ్యత

**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** ప్రకృతి ప్రేమికులు,పర్యావరణ రక్షకులు రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల ఆధ్వర్యంలో సోమవారం ఓజోన్ పరిరక్షణా దినోత్సవం సందర్భంగా తిరుపతి నగరంలోని పలు ప్రధాన కూడళ్లలో పర్యావరణ కాలుష్యం గురించి, ఓజోన్‌ను రక్షించుకోవడం గురించి ప్రజలకు అవగాహన చేయడం,సామాజిక చైతన్యం తేవడం కోసం రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సేన ద్వారా వినూత్నమైన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ నాథ్ మాట్లాడుతూ సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలు భూమి మీద నివసిస్తున్నటువంటి ప్రాణుల మీద పడకుండా తద్వారా వచ్చేటువంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ కల్పించేలా ఓజోన్ సమర్థవంతంగా రక్షణ కల్పిస్తుంది కాబట్టి ఓజోన్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత సామాజికంగా ప్రతి పౌరుని మీద ఉందని తెలియజేశారు.అందుకనుగుణంగా మనందరం పర్యావరణం కలుషితం చేయకుండా ఎయిర్ కండిషనర్ లు తక్కువగా వాడి,చెట్లను అత్యధికం గా నాటాలని పిలుపునిచ్చారు..కార్యక్రమంలో భాగంగా బాలాజీ కాలనీలోని మహాత్మ జ్యోతిరావు పూలే సర్కిల్,ఎం.ఆర్. పల్లి సర్కిల్,ఎన్టీఆర్ కూడలి దగ్గర రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సభ్యులు సామాజిక బాధ్యతతో కూడిన పర్యావరణ రక్షణ నినాదాలతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేలా వినూత్న కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ మొర్రిమేకల దేవరాజులు, డాక్టర్ పైడి అంకయ్య, భాషా,బాలాజీ,దాము, బాలాజీ యాదవ్ ,సాంబి రెడ్డి, వేణు,తదితరులు పాల్గొన్నారు.

# జెత్వానీ కేసులో అసలు సూత్రధారి వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి

**- జగన్ అధికార దుర్వినియోగానికి బలైన ముగ్గురు ఐపీఎస్ అధికారులు**
**-టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్**
**- పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్**




**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** ముంబయికి చెందిన సినీ నటి కాదంబరీ జెత్వానీ అక్రమ అరెస్ట్ కేసులో అసలు సూత్రధారి మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రధాన సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ముంబై సినీ నటి జత్వాని అక్రమ అరెస్ట్ వ్యవహారంలో మొత్తం తెర వెనుక సూత్రధారి పాత్రధారి అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి యొక్క ఆదేశాల మేరకే పోలీస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, క్రాంతి రానా తాతా, విశాల్ గున్ని అత్యుత్సాహంతో వెళ్లి ఒక మహిళ అని కూడా చూడకుండా అరెస్టు చేశారు. సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా అరెస్టు చేసి విజయవాడ తీసుకొచ్చి పోలీస్ గెస్ట్ హౌస్‌లో పెట్టి ఆమెను మానసికంగా చిత్రహింసలకు గురి చేశారని, ఇంత దారుణంగా అరెస్టు చేయడానికి పోలీసు యంత్రాంగాన్ని వాడుకొని ప్రస్తుతం డీజీపీ స్థాయి అధికారి స్వీయ పర్యవేక్షణలో తేలిన ఆధారాల మేరకు ముగ్గురు ఐపీఎస్ అధికారులు సస్పెన్షన్ అయ్యార్ను. ఇంంతటి దారుణమై చర్యకు కారకులైన వైసీపీ నాయకులు, గత ఐదు సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పరిపాలన కన్నా కూడా మాఫియా పరిపాలన సాగిందని, రాజ్యాంగ వ్యవస్థలను రక్షణ వ్యవస్థలను నిర్వీర్యం చేసి చట్ట వ్యతిరేకంగా పౌర హక్కులకు భంగం గలిగేలా రాజకీయాలు సాగించారని, ఈ కేసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయక ముందే ఒక మహిళను అరెస్ట్ చేసి తీసుకు వచ్చారంటే ఇంత కన్నా దారుణం మరొకటి ఉండదని మొత్తం పోలీసు వ్యవస్థకే మాయని మచ్చ తీసుకొని వచ్చారని, ఒక మహిళ పైన ఇంతమంది అధికారులు వేధింపులకు, కక్ష సాధింపులకు పాల్పడ్డారు అంటే సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సినటువంటి పరిస్థితి పోలీస్ అధికారులు కూడా నిబంధనలకి అనుగుణంగా వ్యవహరించకుండా, జగన్ మోహన్ రెడ్డి మెప్పు పొందడానికి ,సజ్జల రామకృష్ణారెడ్డి మెప్పు పొందడం కోసమని ఒక మహిళని బలి పశువులు చేసారన్నారు. నేడు సస్పెండ్‌కు గురై తగిన మూల్యం అనుభవిస్తున్నారని, ఈ మొత్తం కేసుని పరిష్కరించాలంటే ముందు సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు అప్పటి డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాద్ రెడ్డి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కూడా అరెస్ట్ చేయవలసిన పరిస్థితి వస్తుందని, ఈ కేసు ఎట్టి పరిస్థితులను జగన్మోహన్ రెడ్డి మెడకు చుట్టుకుంటుందనీ అనడంలో సందేహం లేద రాష్ట్రాన్ని పరిపాలించిన ఈ మాఫియా మూకల పైన ఉక్కుపాదంతో అణిచివేయాల్సిన అవసరం ఉందని, సస్పెండ్‌కు గురైనటువంటి అధికారులు సీతారామాంజనేయులు క్రాంతి రానా తాతా, విశాల్ గున్నిలు, సిఐలు, ఎస్సైలు హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్ళ కూడదు అని ఆదేశం ఇవ్వటంతో వారికి తీరని అవమానంగా భావించాలని,. పైగా పోలీసు విచారణలో జత్వాని నీ కడుపు పైన తన్నినటు వంటి అధికారి పైన కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మధు యాదవ్, పూతలపట్టు నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి వినోద్ కుమార్, తెలుగు రైతు పార్లమెంటు కార్యదర్శి జైపాల్ పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**- జేఏసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఏ వి నాగేశ్వరరావు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సమగ్ర శిక్షనలో దశాబ్ద కాలం పైగా



కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని సమగ్ర శిక్ష రాష్ట్ర జేఏసీ గౌరవాధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు అన్నారు. వేమన విజ్ఞాన కేంద్రంలో సోమవారం రాయలసీమ జోనల్ పరిధిలో సమగ్ర శిక్ష జేఏసీ ఉద్యోగులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని కోరారు. హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని, సమ్మె కాలానికి సంబంధించి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులతో చేయించుకున్న లోపాయి కార భూయిష్టమైన అగ్రిమెంట్లు సవరించాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు కాంతారావు, మునిరత్నం, రవి ,శివకుమార్, ప్రశాంత్ ,సుబ్రహ్మణ్యం, పెంచలయ్య, దేవరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్ ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జీకార్ స్ట్రీట్లోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తిరుపతి బ్రాంచిని ప్రజల సౌకర్యార్థం తిరుమల బైపాస్ రోడ్డులోని టీఎంఆర్ కల్యాణ మండపం ప్రక్కనున్న నూతన భవనంలోకి తిరుపతి బ్రాంచ్ ను మార్పు చేసి సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ఇండియా జోనల్ హెడ్ ధారాసింగ్ నాయక్, రీజనల్ హెడ్ సి.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన భవనం బ్రాంచ్ ను ఆరంభించారు ఈ సందర్భం వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యంగా తవ బ్యాంక్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. గృహ రుణాలు, బంగారు, వాహనాలకు సంబంధించిన రుణాలను తక్కువ వడ్డీ 8.35 శాతం, వ్యాపార రుణాలకు 8.50 శాతం వడ్డీతో అందించనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ తమ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. బ్రాంచ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎస్వీఎస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.రఘురాములు ఆధ్వర్యంలో ఉచితంగా బీపీ, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తిరుపతి బ్రాంచ్ మేనేజర్ బి. రాజ్ కమల్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాజీ మంత్రి ఆర్కే రోజా

**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ రాష్ట్ర వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మాజీ మంత్రి ఆర్కే రోజాకి నగరి నియోజకవర్గం వైసీపీ నేతలు సోమవారం అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ మంత్రి ఈ పదవిని స్వీకరించి నగరికి విచ్చేసిన సందర్భంగా మాజీ మంత్రి నివాసంలో పదవి రావడం పట్ల ఘనంగా పూలమాల వేసి శాలువాలు కప్పి సన్మానం చేశారు. పార్టీలో అంకితభావంతో పనిచేస్తూ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటూ గత 14 సంవత్సరాలుగా నగరి నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తూ రాష్ట్ర మంత్రిగా ఎనలేని సేవలు చేసిన ఆర్కే రోజాకి పార్టీలో సముచిత స్థానం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేసి ఆమెకు అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, పుత్తూరు మున్సిపాలిటీ చైర్మన్ ఏ.హరి, మోహన్ రెడ్డి ,నారాయణ రెడ్డి, మునెయ్య, సత్య, ఉదయ్ కుమార్, రాజేష్, కృష్ణ ముదిరాజు, చిన్న, రమేష్, చిరంజీవి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి రోజాను గజ మాలతో సన్మానిస్తున్న వైసీపీ నేతలు

# ప్రత్యేక అలంకరణలో శ్రీ కొండమల్లీశ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామిని సోమవారం ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వాహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## జాతీయ సదస్సుకు సంస్కృత వర్సిటీ విసి కృష్ణమూర్తి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కవికులగురు కాళిదాస సంస్కృత విశ్వవిద్యాలయం ఇండియన్ సొసైటీ ఫర్ బుద్ధిస్ట్ స్టడీస్, కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్తంగా 24వ జాతీయ వార్షిక బుద్ధిష్ట్ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ.కృష్ణమూర్తిని గౌరవాధ్యక్షులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధిష్ట్ ఫిలాసఫీ ప్రస్తుత సమాజానికి అత్యంత దోహదపడుతుందన్నారు. బుద్ధిజం ద్వారా ప్రత్యేకించి బహుజన హితాయ, బహుజన సుఖాయ అనే అంశాలను భారత దేశంలో వ్యాప్తి చెందాయని తెలిపారు. అందువల్ల బుద్ధం శరణం గచ్చామి, సంఘం శరణం గచ్చామి అని బౌద్ధుని ఆదర్శాలను మనమందరం పాటిస్తూ, సామాజిక అభివృద్ధి కొరకు, దేశ సంరక్షణకు ఉపయోగిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా జాతీయ సంస్కృతి వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కృష్ణమూర్తిని నిర్వాహకులు జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. సదస్సుకు విచ్చేసిన అతిథులకు ఆయన అభినందనలు తెలియజేశారు.



## అసత్య ప్రచారాలతో ప్రజలను నమ్మించేందుకు జగన్ ప్రయత్నం

### - టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి అసత్య ప్రచారాలతో వైకాపా పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల పేర్కొన్నారు. సోమవారం స్థానిక చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసత్యాలను పదే పదే చెబితే ప్రజలు నమ్మేస్తారనే అపోహను జగన్ మోహన్ రెడ్డి మానుకోవాలని, అనుకోని వరదలు తో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే బురద రాజకీయాలతో దిగజారి వ్యవహరించారు. ప్రకాశం బ్యారేజి ని దెబ్బతీయాలనే దుష్ట తలంపుతో మూడు భారీ పడవులను ఒకటిగా కట్టి వదలిపెట్టి బ్యారేజీకి ప్రమాదకర పరిస్థితికి తీసుకు వచ్చారు, ప్రస్తుతం కొత్త మెడికల్ కాలేజీలును ప్రైవేటు పరం చేయనున్నారని జగన్ , రోజా లు పేక్ ప్రచారం మొదలు పెట్టారన్నారు. ప్రజారోగ్యం , మెడికల్ కాలేజీలు గూర్చి మాట్లాడే నైతిక హక్కు ,అర్హత వారికి లేదని,గత వైకాపా పాలనలో కేంద్రం ఐదు మెడికల్ కాలేజీలు రాష్ట్రానికి కేటాయిస్తే ఒక కాలేజీ భవనాలు కూడా జగన్ పూర్తి చేయించలేక పోయారు. రెండో సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభించడానికి గదులు కూడా లేని పరిస్థితి లు యున్నాయి .అవసరమైన బోధనా సిబ్బంది ని కూడా నియమించలేదు . 50 శాతం సిబ్బంది కూడా లేని కాలేజీలు యున్న విషయం మీకు తెలియదా ఇందుకు సిగ్గు పడవలసిందిపోయి ఇప్పుడు జగన్, రోజాలు చంద్రబాబు నాయుడును విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు మీ పాలనను చీదరించు కొని మిమల్ని 11 సీట్లకు పరిమితం చేసినా మీకు ఇంకా జ్ఞానోదయం కాలేదన్నారు.మీరు మీ తీరు మార్చుకోకపోతే ప్రజలు మిమల్ని క్షమించరు అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు.

## తిరుమలలో అనధికార తట్టలకు కారణం వైసీపీనే

### -జనసేన నేతలపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం
### -నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం తిరుమలలో ఉన్న అనధికార తట్టలు,హాకర్లకు కారణం..గత వైసిపి పాలనలో టీటీడీ బోర్డు చైర్మన్ లుగా పనిచేసిన వైవి.సుబ్బారెడ్డి,భూమన కరుణాకర్ రెడ్డి తీసుకున్న చర్యలేనని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..వైసిపి పాలనలో వైవి సుబ్బారెడ్డి టీటీడీ బోర్డు చైర్మన్ హోదాలో నిబంధనలకు విరుద్ధంగా 250 తట్టలు,షాపులు తమకు సంబంధించిన వారికి కేటాయించడం జరిగిందని ఆరోపించారు. ఆ తర్వాత చైర్మన్గా వచ్చిన భూముల కరుణాకర్ రెడ్డి తన కుమారుడు భూమన అభినయ రెడ్డి కలిసి వారికి భజన చేసే ఇద్దరు ప్రెస్ వాళ్లకి, వైసీపీ నేతలకు అక్రమంగా తట్టలు, షాపులు కేటాయించారని అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో తిరుమలను వ్యాపార కేంద్రంగా మార్చి కోట్ల రూపాయల్లో స్కామ్ చేయడం జరిగిందని మండిపడ్డారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో జనసేన నేతలు అక్రమంగా తట్టలు షాపులు నిర్వహిస్తున్నారని వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. అలాంటి చర్యలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పూర్తి వ్యతిరేకమని, అక్రమాలను,అవినీతిని ఆయన ఎప్పుడు ప్రోత్సహించరని స్పష్టం చేశారు. అలాంటి అక్రమ తట్టలు ఎక్కడైనా జనసేన నేతలకు ఉంటే విజిలెన్స్ విచారణ చేయించి నిర్మొహమాటంగా తీసివేయొచ్చని అన్నారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తనకు అనుకూలంగా ఉన్నవారికి తట్టలు కేటాయించారని ప్రతిపక్ష వైసిపికి చెందిన కొందరు నిందలు వేయడం ఏమాత్రం తగదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన కొన్నాళ్లకే రాష్ట్రంలో ప్రక్షాళన మొదలు పెట్టిందే.. తిరుమల నుంచి అని వైసిపి నేతలు గ్రహించాలని హితవు పలికారు.

## శివయ్య సేవలో గుంటూరు డిఇఓ శైలజ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి పి. శైలజ సోమవారం జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన ఆమెకు ఆలయ అధికారులు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం మృత్యుంజయ స్వామి ఆలయ ప్రాంగణంలో వేద పండితులు ముక్కంటి ప్రసాదాలు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో కె.వి ప్రశాంత్, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## సేవా తత్పరుడు మంత్రి సత్య కుమార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కరోనా సమయంలో ప్రజలకు అండగా నిలిచి సేవా కార్యక్రమాలు నిర్వహించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సేవా తత్పరుడని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ కొనియాడారు. నవజీవన్ ఆశ్రమంలో మంత్రి సత్య కుమార్ పుట్టినరోజు వేడుకలు సామంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించి వృద్దులకు, పిల్లలకు పాలు, పండ్లు, బిస్కట్లు, స్నాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ సేవా తత్పరుడైన సత్యకుమార్ కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, నవజీవన్ ఆశ్రమానికి ఆయనకి తీరని అనుబంధం ఉందన్నారు. వారి పుట్టినరోజు మీ మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. మీ ఆశీస్సులతో ఆయన రాష్ట్రానికి మరింత సేవ చేసే భాగ్యం కలగాలని శ్రీవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ ఆశ్రమం నిర్వాహకులు శ్రీధర్ ఆచార్యులు, బిజెపి నాయకులు నవీన్ రాయల్, హరి, పార్థు రెడ్డి, బాబు, రోషన్ పాల్గొన్నారు.



## వైభవంగా మట్టి వినాయక నిమజ్జనం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో కొండమిట్ట వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పట్టణం నాలుగు మాడ వీధుల్లో ప్రదక్షిణంగా మట్టి గణపతిని ఊరేగింపుగా మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, కోలాటాలు, మహిళలు నృత్యాలు, బాణాసంచా కాల్పులు జరుపుతూ గణపతి బప్పా యోరీయా అంటూ భక్తులు హోరెత్తించారు. వీధి దీపాలు అలంకరణ ఓం జెండాలతో ప్రేక్షకులను ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తు భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకొనేందుకు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి పట్టణం మొత్తం పండుగా వాతావరణంలో మట్టి గణపతి పూజలు అందుకుంటూ చిరిగా నిమజ్జనానికి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా బెరివారి మండపంలో కొండమిట్ట వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని, 10 సంవత్సరాలుగా పరివరణ పరిరక్షణలో భాగంగా పూర్తిగా మట్టి గణపతి ప్రతిమను ఉపయోగించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు మట్టి వినాయకని ఆశీస్సులుతో యావత్తు ప్రజానీకం సుఖసంతోషాలతో వుండాలని కోలా ఆనంద్ కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లి పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, గణపతి భక్తులు, పట్టణ ప్రజలు విరిగా పాల్గొన్నారు.



## నిరస్రాయులకు దుస్తులు పంపిణీ

**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు రెండవపట్టణ పరిధిలో ఉన్న అడవయ్యకాలనీలోని గాడ్ గ్రేస్ సొసైటీ ఆధ్వర్యంలో నడుపుతున్న అనాధ శరణాలయంలోని నిర్భాగ్యులైన వయోవృద్ధులకు,పిల్లలకు పట్టెం ఇందిరాదేవి పట్టెం గంగాధరరావు. తృతీయ వర్ధంతి సందర్భంగా శ్రీ కరుణామయి విద్యాసంస్థల అధినేత బుసినేని కృష్ణకుమార్ దంపతుల దాతృత్వంతో బావ జాపకార్ధం చేస్తున్న పలుసేవా కార్యక్రమాలలో భాగంగా నోట్ పుస్తకాలు. నూతనవస్త్రాలతో పాటు రుచికరమైన పౌష్ఠికాహారం, స్థానిక బ్యూరో ఆఫ్ సోషల్ సర్వీస్ స్వచ్ఛంధసేవాసంస్థ ఆధ్వర్యం లో అందజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛంధ సేవాసంస్థ అద్యక్షులు, కూరపాటి రవీంద్రబాబు మాట్లాడుతూ దీనార్ధులను ఆదరించుటద్వారా దైవసన్నిధిచేరిన రక్తసంభందీకుల ఆత్మశాంతిస్తుందని నమ్ముతున్నామన్నారు. పై కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు భాషాజాన్ పాల్ బాస్ స్వచ్ఛంధ సేవాసంస్థ బాధ్యులు వృద్వి మహిమ గ్లోరి రంతుల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 46వ వార్షికోత్సవం



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు ఆర్టీసీ డిపోలో ఎస్‌డబ్ల్యెఫ్( స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్) 46వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహింరు. సోమవారం ఉదయం గూడూరు ఆర్టీసి డిపోలో కె శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ డి మల్లికార్జున హాజరై ఫెడరేషన్ జండా ఆవిష్కరించి ఐక్య పోరాటాల ఆవశ్యకతను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎం. రఘురామయ్య అధ్యక్షత వహించగా జెండా ఆవిష్కరణ వేదికను జివి రమణయ్య సుందరంగా తీర్చడం జరిగింది. అనంతరం గూడూరు డిపో సీనియర్ నాయకులు ఎం శేషయ్య రిటైర్డ్ ఎస్‌డిఐ గౌరవ అతిథిగా విచ్చేసి ఫెడరేషన్ ఆవిర్భావ పూర్వాపరాలు, ఫెడరేషన్ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ సిఐటియు నాయకులు కామ్రేడ్ జిల్లా సభ్యులు పి శ్రీనివాసులు, అధ్యక్ష కార్యదర్శులు బివి రమణయ్య, ఎస్ సురేష్, సిహెచ్ రాము, డి శ్రీధర్ కమిటీ సభ్యులు ఎస్ఎస్వీ కృష్ణ, ఎం రఘురామయ్య, పి.రమణయ్య, ఎం.గురవయ్య, కె.సుబ్రహ్మణ్యం ఎం.వెంకటేశ్వర్లు, కత్తి సుబ్రహ్మణ్యం, పి.కిరణ్, కె సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** ఇటీవల నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కె.నాగరాజు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను స్వాదీనం చేసుకున్నారు.ఎస్సై తెలిపిన వివరాలు మేరకు మండలంలోని కలవకూరు స్వర్ణముఖి నది ఏరు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం అందడంతో వెంటనే స్వర్ణముఖి నది ఏరు వద్దకు చేరుకొని అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుబాట్టమని తెలిపారు.పట్టుబడిన ట్రాక్టర్ ను స్థానిక స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## సమతుల ఆహారంతో వ్యాధి నిరోధక శక్తి పెంపు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సమతుల ఆహారంతో వ్యాధినిరోధక శక్తి పెంపు అవుతుందని రాస్ కషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ లత అన్నారు. శిశు మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా సోమవారం మండలంలోని సి రామాపురం పంచాయతీ లోకమాతాపురంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, కిశోర బాలికలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రీకరించిన పౌష్టికాహార పదార్థాల చక్రం అందర్నీ ఆకట్టుకుంది. గర్భిణీలు, బాలింతలు ,చిన్నపిల్లలు కిశోర బాలికలకు ప్రతిరోజు పాలు,పండ్లు,కోడిగుడ్లు,తాజా కూరగాయలు,ఆకుకూరలు వంటి సమతుల ఆహారం ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టిక ఆహార వివరాలను తెలియజేశారు.ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాగులు,సజ్జలు, జొన్నలు,కొరలు వంటి చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వలన రోగ నిరోధక శక్తి పెరిగి పిల్లలలో ఎదుగుదల ఏర్పడుతుందని తెలిపారు.అంగనవాడి పర్యవేక్షకురాలు పావనిశ్రీ మాట్లాడుతూ ఆడపిల్లలు చిన్నప్పటినుంచి మంచి బలవర్ధకమైన ఆహారం తీసుకుంటే పెద్దయిన తరువాత మాతా శిశు మరణాల రేటు తగ్గుతుందని చెప్పారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేకించి పలు రకాల పౌష్టిక ఆహార పదార్థాలను వివిధ రూపాలలో అంగనవాడి కేంద్రల ద్వారా అందిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వెంకట మునెమ్మ ,రుక్మిణీదేవి,రూప, వరలక్ష్మి,వాణిశ్రీ ,దేశమ్మ, పలువురు చిన్న పిల్లల తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# బాబు జగజ్జీవన్ రామ్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ నియామకం

## - గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ పి. సి .రాయులు



**తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్:** స్థానిక బైరాగి పట్టెడ బాబు జగజీవన్ రామ్ పార్క్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ప్రకటించారు. దీనిలో భాగంగా వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ పి సి రాయులను నియమించినట్లు ఆ అసోసియేషన్ అధ్యక్షులు ఉదయగిరి రఘు, ప్రధాన కార్యదర్శి బి.చంగల్ రాయులు, కోశాధికారి జమాల్ వల్లి తెలియజేశారు. పార్కులో సోమవారం నిర్వహించిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా పి.సి రాయులు మాట్లాడుతూ నడక అనేది అన్ని రకాల జబ్బులకు ఫుల్ స్టాప్ పెడుతుందని అన్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో ఒక గంట సేపు నడవడం వలన మనిషికి శారీరక ఆరోగ్యంతో పాటు మనసు ప్రశాంతంగా ఉంటుందని తెలియజేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు నడకను నిత్య ప్రక్రియ కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు ఉదయగిరి రఘు, ప్రధాన కార్యదర్శి పి.చంగల్ రాయులు, ఉపాధ్యక్షుడు జి రెడ్డయ్య, కోశాధికారి జమాల్ వల్లి, ప్రధాన లీగల్ అడ్వైజర్ ఎం.పీ.తారక రామ్, అడ్వైజర్ బాబయ్య మాట్లాడుతూ.. అసోసియేషన్కు పెద్దలు పిసి రాయులను గౌరవ అధ్యక్షులుగా నియమింపడం వలన సంస్థ మరింత బలోపేతం అవుతుందని తెలియజేశారు. అంతేకాకుండా అసోసియేషన్ ను ముందుండి నడిపే శక్తి సామర్థ్యాలు పి సి రాయులలో ఉన్నాయని ఈ సందర్భంగా పిసిరాయలను కొనియాడారు. అనంతరం పిసిరాయలను అసోసియేషన్ నూతన కార్యవర్గ నేతలు సభ్యులు వాకర్ స్ శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలతో పాటు సభ్యులు 500 మందికి పైగా వాకర్సు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అబాకస్ పోటీల్లో పలమనేరు విద్యార్థుల ప్రతిభ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** చెన్నైలో ప్రవీణ్, జ్యోతి అబాకస్ అకాడమీ పోటీల్లో ఎక్స్ ట్రా జీనియస్ నిర్వహించిన 23వ అబాకస్ వేదిక్



మ్యాథ్స్ కాంపిటీషన్‌లో పలమనేరు పట్టణానికి చెందిన 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వాణి విద్యాశ్రమం నుంచిసమీరు సమీర్, సందీప్, షణ్ముఖేల్, ఓఎల్ఎల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుంచిస్రవంతి, లక్ష్మీకాంత్, నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి విష్ణువర్ధన్, విశ్వ భారతి స్కూల్ నుండి రుత్విక శ్రీ,ఈమాస్ ఎస్ స్విస్ స్కూల్ నుండి గ్రేసీ కౌశిక, గ్రీష్మ శ్రీ, హేమ శ్రీ, కార్తికేయన్, సాయి సాత్విక్, చేతన, దేవేష్ రెడ్డి, చేతన్ సాయి, వీరితోపాటు రెండు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 9 మంది విద్యార్థులు ఛాంపియన్‌గా గెలుపొందారు. మరో ఆరుగురు విద్యార్థులు విన్నర్స్‌గా గెలుపొందారు. వీరిలోగీష్మ శ్రీ సూపర్ టాపర్‌గా నిలిచి లెనోవా ట్యాబ్‌ను గెలుచుకొని విజయకేతనం ఎగరవేసినారు. వారి వద్ద నుండి బహుమతి అందుకున్నారు. ఈ తొమ్మిది మంది విద్యార్థులను పలువురు అభినందిస్తున్నారు. ఇది వాణి విద్యాశ్రమం స్కూలు యొక్క ఘనత అని చెప్పవచ్చును.

# దళిత కులస్థులపై అగ్రకులస్తుల అరాచకం

**గంగవరం మేజర్ న్యూస్:** దళిత కులస్థుల పై అగ్ర కులస్తులు అరాచకం చేసిన సంఘటన మండలంలోని సాయి బాలాజీ వీధి లో సోమవారం ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితులు గురురాజా, ఇతని భార్య రత్నమ్మ తెలిపిన వివరాల మేరకు వివరాలు ఇలా...తాము కూలీ నాలి చేసుకుని సాయి బాలాజీ వీధి సమీపంలో ఉన్న సుబ్బరాయప్పకుంట వద్ద నివాసముంటున్నామని తెలిపారు. అదే ప్రాంతంలో అగ్ర కులానికి చెందిన సుబ్రహ్మణ్యం నాయుడు పోలీస్ కుటుంబం నివసిస్తున్నారని తెలిపారు. ఆ కుటుంబం వారు ప్రభుత్వ భూములో కారు పార్కింగ్ చేసుకోవడానికి ఒక రేకుల షెడ్డు నిర్మించారని, వారి కారు పక్కలోనే తమకు సంబంధించిన స్కూటర్ను చాలా రోజుల నుండి అక్కడే పార్కింగ్ చేసేవారమని పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీ తాము స్కూటర్ పెట్టిన విషయాన్ని గమనించిన పోలీస్ సుబ్రమణ్యం నాయుడు కుమారుడు నవీన్ తమ స్కూటర్ను షెడ్డు లో నుండి పక్కకి ఈడ్చి పడేశాడు దాన్ని గమనించిన తన భర్త గురు రాజా ఏం నవీన్ మా స్కూటర్ని పక్కకు పడేసింది ఎందుకని అడుగుతుండగానే విచక్షణారహితంగా దాడి చేసి కొట్టి, చొక్కా ,చింపి, కులం పేరుతో దూషిస్తుండగా గొడవ తెలుసుకొని అడగడానికి వెళ్లిన తనను కూడా సుబ్రమణ్యం నాయుడు భార్య సులోచన, కుమార్తె భాను కలిసి కిందపడేసి కొట్టారని బాధితురాలు రత్నమ్మ ఆరోపించారు. అంతటితో ఆగకుండా నవీన్ తనకు బెంగళూరులో రౌడీలు ఉన్నారని





వారిని పిలిపించి మీ అంతు చూస్తామని, మా నాన్న పోలీస్ , తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టిస్తామని, ఇక్కడ ఎలా బ్రతుకుతారో మీఅంతు చూస్తానని సవాల్ చేయడంతో భయంగా ఉందని కంటతడి పెట్టారు. జరిగిన దాడిపై అదే రోజు గంగవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని ఇంతవరకు విచారణ కూడా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారి నుండి తమకు ప్రాణ నష్టం కలిగే ప్రమాదం ఉందని రక్షణ కల్పించాలని కోరారు.

## వేలంలో వినాయక లడ్డూ రూ. 31,116



పుంగనూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తేరువీధి నందు శ్రీ వివేకానంద సేవా సంఘం వారి ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా అతి వైభవంగా నిర్వహించారు. ఆదివారం వినాయక విగ్రహం వద్ద లడ్డూ వేలం వేయగా ఈ వేలం పాట నందు చిత్తూర్ జిల్లా రాయల్ పీపుల్స్ ఫ్రంట్ యూత్ వింగ్ కన్వీనర్ పూల హేమంత్ కుమార్ రాయల్ పాల్గొని రూ.31, 116లకు స్వామి వారి లడ్డూను వేలం పాట ద్వారా తన సొంతం చేసుకున్నారు.

## పేదింటి విద్యా కుసుమం అశ్విన్



**కుప్పం,మేజర్ న్యూస్:** పట్టణంలో వడ్డిపల్లిలో పేదింట విద్యా కుసుమం వెలిసింది. వడ్డిపల్లిలో పాల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఇంద్రన్, ఆశల కుమారుడు అశ్విన్ వైద్య విద్య ప్రవేశ పరీక్షలో 529 మార్కులు సాధించి పిఈఎస్ వైద్య కళాశాలలో ఉచిత ప్రవేశాన్ని సాధించారు. విషయం తెలుసుకున్న స్థానికులు అశ్విన్ ను మట్టిలో పుట్టిన మాణిక్యం అని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. భవిష్యత్తును ఆలోచించి వర్తమానంలో పని చేసే నాయకునిగా పేరొందిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గంలో అభివృద్దే ధ్యేయంగా గత 40 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. కుప్పంను ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేయాలని, ప్రజలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి పరచాలని ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టారు. ఇందులో భాగంగానే పలు విద్యా సంస్థలను ప్రారంభించడంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధికి పలు రకాల పథకాలను ప్రవేశపెట్టారు. అలాంటి పాడి పరిశ్రమలు నమ్ముకుని జీవిస్తున్న రైతు కుటుంబానికి చెందిన విద్యార్థి స్థానికంగా ఉన్న పీఈఎస్ వైద్య కళాశాల నందు ప్రవేశం పొందడం పై స్థానిక ప్రజలతో పాటు పలువురు విద్యావేత్తలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పాడి రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పాడి రైతుల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం బస్సు ఘన అభివృద్ధి సంస్థ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో మండలంలోని పివిపురంలో ఏర్పాటుచేసిన గర్భ కోసం వ్యాధుల చికిత్స శిబిరం, రైతు అవగాహన సదస్సు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువులు పై మన మండలం అధికంగా ఆధారపడి ఉన్నారని చెప్పారు. పశువులకు వచ్చే వ్యాధులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వైద్యశాల సలహాలు తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లా పశు గణాభివృద్ధి సంఘం డిప్యూటీ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం గర్భ కోసం బాధలను పలు పశువులకు పరీక్ష చేశారు. అలాగే 90 శాతం పేదలకు పుట్టడంపై అవగాహన కల్పించారు ఈ క్రమంలోనే ఏడాదికి ఒక దూడ పుట్టాలంటే ఎలాంటి పోషణ తీసుకోవాలని పాడి రైతులకు చెప్పారు. అనంతరం సుమారు 100 పార్టీలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందలను పంపిణీ చేశారు. పాడి రైతులకు మందులతో పాటు మినరల్ మిక్సర్‌ని ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జనార్ధన్ చౌదరి, తెదేపా నాయకులు రాజేష్, మల్లిరెడ్డి, ప్రాంతీయ పశు వైద్యశాల చంద్రగిరి అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, వైద్యాధికారులు జయ కిషోర్, హేమ కుమార్, వైద్య బృందం పాల్గొన్నారు.

## ఓజోన్‌ను రక్షించడం మనందరి బాధ్యత



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** ప్రకృతి ప్రేమికులు, పర్యావరణ రక్షకులు సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు ఉత్తరాది గీత ఆధ్వర్యంలో సోమవారం ఓజోన్ పరిరక్షణా దినోత్సవం సందర్భంగా చౌడేపల్లిలో పర్యావరణ కాలుష్యం గురించి,ఓజోన్ ను రక్షించుకోవడం గురించి ప్రజలకు అవగాహన చేయడం,సామాజిక చైతన్యం తేవడం కోసం కార్డ్స్ సేన ద్వారా వినూత్నమైన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరాది గీత మాట్లాడుతూ సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలు భూమి మీద నివసిస్తున్నటువంటి ప్రాణుల మీద పడకుండా తద్వారా వచ్చేటువంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ కల్పించేలా ఓజోన్ సమర్థవంతంగా రక్షణ కల్పిస్తుంది కాబట్టి ఓజోన్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత సామాజికంగా ప్రతి పౌరుని మీద ఉందని తెలియజేశారు. అందుకనుగుణంగా మనందరం పర్యావరణం కలుషితం చేయకుండా ఎయిర్ కండిషనర్‌లు తక్కువగా వాడి, చెట్లను అత్యధికంగా నాటాలని పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతతో కూడిన పర్యావరణ రక్షణ నినాదాలతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేలా వినూత్న కార్యక్రమాలు చేశారు.

## ప్రధాన రహదారి మరమ్మతులకు శ్రీకారం

- ఎమ్మెల్యేతో ప్రారంభోత్సవం



**చిల్లకూరు(గూడూరు), మేజర్‌న్యూస్:** సాగరమాల రహదారి నిర్మాణంతో ఛిద్రమైన మండల ప్రధాన రహదారి మరమ్మతులకు ఎట్టకేలకు శ్రీకారం చుడుతున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మండల పరిధిలోని పాలిచర్లవారిపాళెం గ్రామం వద్ద పనులను ఎంఎల్‌ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ ప్రారంభిస్తారని తెలిపారు. పాలిచర్లవారిపాళెం నుంచి ఉడతావారిపాళెం రోడ్డు వరకు గల ఆర్ అండ్‌బి రోడ్డుకు ప్యాచింగ్ పనులను సాగరమాల గుత్తేదారు సంస్థ మేఘ ప్రారంభిస్తుదని తెలిపారు. ఇటీవల కాలంలో మండల ప్రధాన రహదారి వెంబడి గ్రామల ప్రజల నుంచి ఆందోళన తీవ్రం కావడంతో ఎంఎల్‌ఏ చొరవ తీసుకుని గుత్తేదారు సంస్థతో మాట్లాడి బిటి మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## పీఎం మత్స్య సంపద యోజనను సద్వినియోగం చేసుకోండి

### - జిజేఎమ్ చారిటబుల్ ఫౌండేషన్ నిర్వాహకులు చెన్నకేశవ నాయుడు పిలుపు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని గురజాల చారిటబుల్ ఫౌండేషన్ నిర్వాహకులు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తండ్రి గురజాల చెన్నకేశవ నాయుడు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సోమవారం ఉదయం స్థానిక జానకారపల్లిలో పీఎం మత్స్య సంపద యోజన పథకం కింద మంజూరై ఏర్పాటు చేసిన స్టాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చెన్నకేశవులు నాయుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. స్టాల్ నిర్వాహకులు శైలేష్, సతీష్ మాట్లాడుతూ చిత్తూరు నగరవాసులకు తక్కువ ధరతో మంచి పౌష్టికాహారాన్ని అందించేలా స్టాల్ ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. తక్కువ లాభంతో నాణ్యమైన చేపలను వండి కస్టమర్లకు అందిస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథి గురజాల చెన్నకేశవులునాయుడును స్టాల్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగరానికి చెందిన పలువురు ప్రముఖులు, కస్టమర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పౌర హక్కుల నేతకు ఘనంగా నివాళులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రెండు తెలుగు రాష్ట్రాలలో పేద ప్రజల పక్షాన నిబద్ధతతో నిలిచి, తన జీవితం చివరి వరకు పౌరహక్కుల్ని కాపాడటంలో అనేక ఉద్యమాలు నడిపిన పోరాట యోధులు కవి, రచయిత, ప్రముఖ న్యాయ కోవిదులు బొజ్జాతారకం 8వ వర్ధంతిని స్థానిక ఎం.ఆర్.పల్లి, ఆర్పిఐ కార్యాలయము నందు సోమవారం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాచే, ఆ పార్టీ దక్షిణ భారత అధ్యక్షులు పూతలపట్టు పి. అంజయ్య ఆద్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాలు, సంస్థలు పార్టీలకు



చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ కారంచేడు, చుండూరు లక్ష్మం పేట బాధితులకు అండగా నిలిచి ఒకవైపు ప్రజా ఉద్యమాలు మరోవైపు న్యాయపోరాటం చేయడతో ముద్దాలకు శిక్షలు వేయించడంలో ప్రధాన భూమిక పోషించారని తెలిపారు. బొజ్జా తారకం చేతుల మీదుగా రాసిన రచన పోలీసులు అరెస్టు చేస్తే ఏమి చేయాలి?, కులం- వర్గం ఉద్యోగులకు హక్కులుంటాయా? నేల, నాగలి, మూడెద్దులు. పుస్తకాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో బాగా ప్రాచుర్యం పొందినాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిన్నం పెంచలయ్య, వీసీకే, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు ఏ. సుబ్రహ్మణ్యం ఎస్సీ,ఎస్టీ, టీటీడీ ఉద్యోగుల సంఘం. అధ్యక్షులు డాక్టర్: మేడికొండ ప్రసాదరావు. కవి, రచయిత, గొడుగు చింత గోవిందయ్య, సీనియర్ జర్నలిస్టు, కవి, రచియిత అరవ జయపాల్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చిన్నం కాళయ్య తిరుపతి పట్టణ నాయకులు డిఎంసి భాస్కర్, బీసీ కేశవులు, బొజ్జతారకం కాలనీ అధ్యక్ష కార్యదర్శులు మేకల బాబు, ఎం. నాగేంద్ర, రాజేష్, కిషోర్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## ధ్యాన మందిరంలో రామకృష పరమహంస, శారదదేవిల విగ్రహాలు

**పుత్తూరు, మేజర్ న్యూస్ :** పుత్తూరు అరేటమ్మ గుడి దగ్గర పిరమిడ్ ధ్యాన కేంద్రాలు వ్యవస్థపాకులు బ్రహ్మర్షి పితామహా పత్రీజీ చే భూమి పూజ చేసి నిర్మించిన శ్రీ త్రినేత్ర పిరమిడ్ దివ్య ధ్యాన దేవాలయంను సోమవారం ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు 2వ వార్షికోత్సవనికి విశిష్ట అతిగా 109 సంవత్సరాల హిమాలయ గురువు శ్రీ శ్రీ శ్రీ సంతు సదానంద గిరి మహారాజ్ విచ్చేసి ప్రాంగణంలో నిర్మించిన శ్రీ రామకృష పరమహంస, శారధదేవిల విగ్రహాలు ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతీ మనిషి ప్రపంచ్చిక విద్యతో పాటు ఆధ్యాత్మిక జ్ఞానం తప్పనిసరిగా ఉండాలంటే ధ్యానం తప్పనిసరిగా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రదేశాల మాస్టర్స్, కమిటి సభ్యులు సుబ్రహ్మణ్యం (యోగ మాస్టర్),



సుజాత, మదన మేడం, జయచంద్ర, సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి సత్య కుమార్ జన్మదిన వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ పుట్టినరోజు వేడుకలను బిజెపి నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక సాగర్ లోని సంకల్ప సిద్ధి వినాయక స్వామి ఆలయంలో మంత్రి పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ సత్య కుమార్ సాధారణ కార్యకర్తగా బిజెపిలో ప్రస్థానం సాగించి జాతీయ కార్యదర్శి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఎదిగరని కొనియాడారు. సంకల్ప సిద్ధి వినాయక స్వామి ఆశీస్సులతో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మస్తాన్, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, సుధాకర్, రవి, నాదముని, లక్ష్మయ్య పాల్గొన్నారు.



# అవసరమైతే పుంగనూరు నుండి పోటీ చేస్తా

**నియోజకవర్గాన్ని టీడీపీ అభివృద్ధి చేస్తే అభినందిస్తా**

**ప్రజా సమస్యల పరిష్కారం కోసం వార్డు పర్యటన చేస్తా**

**రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పుంగనూరు పర్యటన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆయనను అడ్డుకుంటారనే ఉద్దేశ్యంతో పోలీసులు భారీగా పుంగనూరులో మోహరించారు. ముఖ్యంగా మున్సిపాలిటీలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యే అవకాశం ఉండడంతో మున్సిపల్ కార్యాలయం ఎదుట పోలీసులు భారీగా మోహరించి తమ గుర్తింపు కార్డులు ఉంటే తప్ప వైకాపా నేతలను కార్యాలయంలోకి అనుమతించకుండా పోలీసులు అడ్డుకోవడం జరిగింది. దీనితో పోలీసులు, వైసీపీ కార్యకర్తల మధ్య స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. వైసీపీ శ్రేణులు మాత్రం పోలీసులును నెట్టివేసి కార్యాలయంలోకి వెళ్లడం జరిగింది. అనంతరం కార్యాలయంలోకి వచ్చిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పార్టీ నాయకులు, కార్య కర్తలతో సమావేశమై మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులవుతున్న ఏఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టలేదన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులన్నీ ఎక్కడకక్కడ ఆగిపోవడం జరిగిందన్నారు. ఆ పనులన్నిటిని కూటమీ ప్రభుత్వం పూర్తి చేసి ప్రజల పక్షాన నిలబడాలని కోరుతున్నామన్నారు. అధికారంలోకి రాకముందు ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ఇంకనూ అమలు కాలేదన్నారు. అంతేగాక మా ప్రభుత్వ హయాంలో పుంగనూరు ప్రాంతంలో పెప్పర్ కంపెనీ బస్సుల తయారీ పరిశ్రమను తీసుకుని రావడం జరిగిందని ఆ పరిశ్రమకు కూటమి ప్రభుత్వ నేతలు అడుగడుగున అడ్డంకులు సృష్టించి పరిశ్రమ వెనకకు పోయే విధంగా పనిచేస్తున్నారన్నారు. అలాంటి పనులు చేయకుండా కూటమిప్రభుత్వం పరిశ్రమ ప్రతినిధులకు అండగా నిలబడి పరిశ్రమ పూర్తయ్యేలా చూడాలని తద్వారా అనేక అనుబంధ పరిశ్రమలు రావడం జరుగుతుందని, ఉపాధి ఉద్యోగాలు వస్తాయన్నారు. ముఖ్యంగా పట్టణంలో గతఐదేళ్ల కాలంలో ఎప్పుడు నీటిసమస్య ఉండేది కాదన్నారు. ఈ ప్రభుత్వం వచ్చినాటి నుండి చాలా వార్డులలో నీటిసమస్య ఎక్కువై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తే వారిని స్వయంగా అభినందిస్తామన్నారు. ఇప్పట్లో నియోజకవర్గ పునర్విభజన జరిగే అవకాశంలేదని ఒకవేళ జరిగితే పుంగనూరు నియోజకవర్గం మాకు తల్లి లాంటిది కాబట్టి ఏ మండలాన్ని వదులుకునే ప్రసక్తే లేకుండా నేరుగా నేనే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానన్నారు. పార్లమెంట్ సమావేశాలు ముగిసిన వెంటనే పుంగనూరు పట్టణంలో వార్డు పర్యటన చేపట్టి ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హలీం చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప, వైసీపీ నేతలు కొండవీటి నాగభూషణం, వెంకటరెడ్డి యాదవ్, భాస్కర్ రెడ్డి, ఆవుల అమరేంద్ర, ఫక్రుద్దీన్, షరీఫ్, రెడ్డప్ప, కృష్ణమూర్తి, చంద్రారెడ్డి యాదవ్, కొత్తపల్లి చెంగారెడ్డి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా ఎంఎస్.సుబ్బలక్ష్మి జయంతి

**విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మేయర్ డాక్టర్ శిరీష**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రముఖ సంగీత విద్వాంసురాలు ఎంఎస్ సుబ్బలక్ష్మి 108వ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, శ్రీ వెంకటేశ్వర సంగీత కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు తిరుమల తిరుపతి దేవస్థానం మరియు శ్రీ ఎస్వీ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా ముద్దుబాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ సంగీత సరస్వతి ఎంఎస్ సుబ్బలక్ష్మి జయంతి వేడుకలు జరుపుకోవడం మన అదృష్టమని తెలియజేశారు. ఆమె గానంతో చేసిన సుప్రభాతంతో మేలుకొలుపుతుందని తెలిపారు.

శ్రీనివాస సేతు (వారిది) నిర్మాణ దశలోవిగ్రహాన్ని అక్కడి నుంచి తొలగించడం నిర్మాణ పనులు పూర్తి కావడంతో తిరిగి యధాస్థానంలో ప్రతిష్టించడం జరిగిందని తెలిపారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్యకళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని సుబ్బలక్ష్మి గానం చేసినటువంటి కొన్ని కీర్తనలు పాడి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా ముద్దు బాల ఆప్కాన్స్ స్వామి పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న సినీదర్శకుడు కె.రాఘవేంద్ర రావు



**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ దర్శకుడు కె.రాఘవేంద్ర రావు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# శ్రీవారిని దర్శించుకున్న దేవదాయశాఖ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఏపీ దేవదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీవారి ఆశీస్సులు సంపూర్ణంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రాష్ట్రంలోని ఒక భాగం అతలాకుతలం అయ్యిందిని 10 రోజుల పాటు ప్రజలు నిలువ నీడ, తినడానికి సరైన తిండిలేక అలమటించారన్నారు. సీఎం చొరవతో అధికార యంత్రాంగం, పార్టీలు అన్నీ కలసి వేగంగా సహాయక చర్యలు చేపట్టి ఓ మంచి వాతావరణాన్ని నెలకొల్పడం జరిందన్నారు.



# సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడం ప్రతి విద్యార్థి ప్రథమ కర్తవ్యం

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**

సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడం ప్రతి విద్యార్థి ప్రథమ కర్తవ్యమని తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. సోమవారం నగరంలోని ఆర్ఎల్ఎన్కళ్యాణ మండపంలో మిట్టూరు నందుగల విజయం డిగ్రీ కళాశాల 21వ వార్షికోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ విచ్చేశారు. ఆయన విద్యార్థులను దేశించి మాట్లాడుతూ విద్య కేవలం విద్యార్థులకు ఉద్యోగాన్ని సాదించేవిగా మాత్రమే కాకుండా సమాజ హితానికి ఉపయోగ పడేలా ఉండాలన్నారు. అనంతరం విశిష్టఅతిథి ఆకెళ్ళ రాఘవేంద్ర మాట్లాడుతూ చదువు ద్వారా విద్యార్థులు తమలోని నైపుణ్యాలను మెరుగు పరచుకొని తమ తల్లి తండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆధునిక పోటీ ప్రపంచంలో ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని తెలిపారు. తదనంతరం విజయం విద్య సంస్థల అధినేత డా.ఎం. తేజోమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను, వనరులను అందించడంలో 'విజయం' ఎల్లప్పుడు ప్రథమస్థానంలో ఉంటుందని తెలియజేశార. 25 సంవత్సరాలుగా మమ్మలిని అన్ని విభాగాలలో ప్రోత్సహిస్తున్న విద్యార్థులు, తల్లితండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విజయం విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్ట డా.ఎం.శైలజమూర్తి కళాశాల వార్షిక నివేదికను నివేదించారు. అకాడమిక్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు, క్రీడల విభాగంలో విజేతలకు బహుమతుల ప్రదానం చేసారు. అనంతరం కళాశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.







## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**గూడూరు నియోజకవర్గం :**
1. చిల్లకూరు, 2. కోట

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. డక్కిలి, 2.బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.పాకాల, 2.చిన్న గొట్టికల్లు, 3.ఎర్రవారి పాలెం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116